నక్క జిత్తులు

(యద్దనపూడి వెంకటరత్నంగారు)

ఒక నక్క అడవిలో తిరుగుతూ యుండగా, చచ్చిన యేనుగ ఒకటి కనుపించినది. దాని మాంసమును తినవలెనని అత్యంతాసక్తితో దాని చుట్టూ తిరిగినది కాని, సం దెక్కడా దొరుకలేదు. చర్మమును ఛేదించి కన్నము పెట్టాలని చూచింది గాని దట్టమైన చర్మమునుబట్టల్లా స్వాధీనం కాలేదు. తిన వలెననే ధ్రుఢ తొందరపెట్టుచున్నకొలది అన్యమృగ మేదైనా వచ్చి తన్ను దరిజేరకుండా తనిమి తన్నుకుపోతుం దేమో అనే భయము కలలేపెట్ట సాగినది. కాని దైవమే వున్నాడనుకొంటూ, పరితాపపడుచుండగా, ఒక సింహ మాత్రోవను వచ్చినది. దానిని చూడడంతోనే, దీని గుండెలలో రాయి పడింది. కాని ధైర్యమువూరేను విడనాడలేదు. కొంచెం నిదానించగా దాని కీ క్రింది శ్లోకము జ్ఞాపకము వచ్చినది.

శ్లో॥ ఉత్తమం ప్రణిపాతేన, శూరం భేదేనయోజయేత్। నీచమల్ప ప్రదానేన సమశక్తిం పరాక్రమైః॥

అని పెద్దలు వచించినారు గదా? ఈ సూత్రములోని నియమముల ననుసరిద్దాం. నాకు సంకల్ప సిద్ధి యెందుకు కాదో చూద్దాం అనుకొన్నది.

ప్రస్తుతము యీ గండము తప్పించుకొనుట యెట్లా అని, విషయం విమర్శింప సాగినది. సింహమంటే మృగరాజు గదా? ఇది ఉత్తమజాతిలో జేరినది ఉత్తమం ప్రణిపాతేన అను నియమం ప్రకారం ప్రవర్తించి ఈ గండం జాటా లని నిశ్చయించుకొని, వెంటనే సింహమునకు యెదురుగుండా వెళ్లి, సాష్టాంగ దండప్రణామం యాచరించి స్వామి, భృత్యుడను, రక్షించాలి అన్నది. సింహము నక్క నాశీర్వదించి, నీకు కావలసినపని యేమి అని అడుగగా, నక్క చేతులు జోడించి, వినయముగా, ప్రభూ? నే నీ అడవియందు సంచరించుచుండగా, ఈయేనుగ యిక్కడ చచ్చి పడియుండుటను గాంచితిని. వెంటనే యేలిన వారి సన్నిధానమునకు వచ్చి యీసంగతిని నిజే దింపదలచితినిగాని, యీలోపుగా తుష్ట్రమృగము లేదైన వచ్చి దీనిని అంటుకొని, ఉచ్ఛిష్టము గావింతువేమో యని, విడనాడి వచ్చుటకు సంకోచించితిని. నా అదృష్టమువల్ల తాపీ యీ త్రోవను వచ్చుట తటస్థించినది. నేను ధన్యుడను గాన తమరు దీని నారగింప నా ప్రార్థన అని అన్నది.

మృగరాజా మాటలవిని, స్వజాతిలో తమ్ము నీ స్వామిభక్తి పరాయణతకు బాగు, అంతసంతోషితిని. మేము మృగరాజులము. స్వభుజో పార్జితవిత్తముచే, తుష్టిపాపములను దీర్చుకొనజాలుట మాసైజము. అన్యులచేత వార్జింపబడినవాటిపై నాధారపడి జీవింపజాలుట మా జాతికి పనాజలక్షణముకాదు. సత్కుతి నులకు వారలు, యెటుల యిక్కట్టులకు లోనుగావలసి వచ్చినను ఎట్లు నీతిదప్పుచు కీడ్యకొనగలో, ఆ పైయెట్టి దుర్భర సంకట పరిస్థితు లావిర్భవించినను, మేము నీతిని విడనాడము. మదించిన యేనుగలయొక్క కుంభస్థలములను క్రొక్కలు గాలించి, అందలి మెదడును ఆరగింతుముగాని, ఎంతో కోమలముగానుండి, శవనవలాడుచున్నను తృణముల నాశింపము. మండుచున్నకొలదుకంచు పెటుల త్రిప్పినను, మంటలు పైకే యెట్లుండునో, అట్లే యెన్నిఖిధములను యీతిబాధల ననుపరింపవలసి వచ్చినను ప్రాణములనైనను త్యజింతుముగాని, పౌరుషమునకు భంగము రానీయము. ఇట్టి మాతత్వము నీవెరుంగనిదికాదు. నీవు ప్రభుభక్తిపరాయణుడవు గనుక నీవిభ్యుక్తధర్మమును నిర్వర్తించితివి. నీభక్తికి మెచ్చితిని, గాన యభీష్టేచ్ఛగా నీకీ దీనిని ఆరగింపుమని ఆజ్ఞనిచ్చెడలిపోయినది. దానితో ఒకగండము గడచినది గదా అని సంతోషించినది. కాని యింకా యిల్లాంటు వెన్నోస్తాయో అనే సందేహము మాత్రము తదలలేదు.

ఇంతలో ఒక పెద్దపులి ఆత్రోవను వచ్చినది. దానిని చూడటంతోనే దీనికి కంపమెత్తినది గాని భయపడినట్లు మాత్రము పైకి కనబడలేదు. కాని యీ అశాంతరం తప్పించుకోవడ మెట్లాగా అని ఆలోచించుట మాత్రము మానలేదు. సాధారణముగా, శౌర్యవంతులను గురించి చెప్పడంలో వీరు పులివంటివాడురా అని పోలుస్తూయుండటం విన్నది. అందువలన, యిది శూరజాతిలో చేరినదని నిశ్చయించుకున్నది. శూరుడు మంచిమృత్యువు వంటివాడు గదా అనుకొన్నది మంచిమృత్యువు పైకినున్న గాను, నిర్మాలిన్యముగాను, సుందరముగా వున్నప్పటికి, లోపలిభాగము, వెలుపలిభాగము కంటె భిన్నముగా మందుటరబట్టి, మూడితో కన్నముచేయబడి తజ్జాతాచారముచేత బంధింపబడుటను గాంచినది. ఆట్లే ప్రాపంచిక సుఖముల నపేక్షించక శౌర్యప్రతాపనిధి యగు పురుషుడు తనబాహ్యాడంబరములను పరచేష్టనస్వరూపమును జీవాత్మతో మేళవించి వికృత నొందింప నశక్తుడై యుండునని కన్పట్టినది. ఇదియునుగాక సామదానములచేత సాధ్యపడనిదానిని శక్యమొనరించుకొనుటకు భేదమే శరణ్యమను ఆర్యోక్తి ననుసరించుట తప్పనిసరి యనుకొన్నది. అంతేకాకుండా "ఉత్తమం ప్రణిపాతేన" అను శ్లోకములో ఉత్తముడు దాటిపోయినాడు గదా! అటుతర్వాత 'శూరం భేదేనయోజయేత్' అని వున్నది గనుక భేదముచేత దీనిని వశపర్చుకుందా మనుకొన్నది.

వెంటనే పెద్దపులిని సమీపించి మామగారు యెప్పుడో దయచేశారా. అని కుశలప్రశ్న చేసినది. పెద్దపులి దీనిమాటలు వినివినట్టు నటించి యేనుగ వరికి దేర నుద్యమించినది. ఇ దేమిటి? మామా? దబ్బిచ్చి తద్దినం కొనుక్కుంటున్నావు అని మెల్లగా అంటూ నీకు సుఖంగా కాలంగడిచే రోజులు జేవు. కాబోలు అన్నది. పెద్దపులికి యిదేమిటిరా? ఇల్లా అంటూయున్నదానే సంకోచంగలిగి ఆజేమి? అల్లుడా అట్లంటూయున్నావు అన్నది. చెపుతాను వినుమని నక్క యీవిధముగా చెప్ప మొదలిడినది

ఈ యేనుగు, మృగరాజగు సింహము చంపి, తాను స్నానంచేసి అర్ఘ్యప్రదాన మిచ్చి, వచ్చిన దాకా, నన్నిక్కడ కాపలా వుండమన్నది. ఇప్పుడే సమీపమందలి సరస్సున కేగినది. వెడుతూ, వెడుతూ యేమి చెప్పినదంటే, ఒకప్పు డిట్లే తా నొక యేనుగనుచంపి, స్నానార్థ మేగి, తిరిగి వచ్చునంత లోపల, ఒక వ్యాఘ్రము, కావలావాడెంత చెప్పినను, లక్ష్యపెట్టక, భక్షింపసాగినదనిన్ని, అటుపిమ్మట తనకున్నూ వ్యాఘ్రమునకు ఘోరమగు పోరు జరిగినదనిన్ని, దానిని హతమార్చి, అటుతర్వాత ఆరణ్యమందు పెద్దపులి యనునది లేకుండా జేయుదు నని తాను శపథమూనినట్లున్నూ, యెవరైనా, యిప్పుడు దీనిని ముట్టువస్తే వారి కీ సంగతి జ్ఞాపకం చేయవలసిన దని మరీ మరీ చెప్పినది. ఇది చేసిన సంగతి; అని చెప్పినది. అట్టి భయమేమీ లేక, ఆజ్ఞ పెట్టుతోవాలని వుంటే నీయిష్టం వచ్చినట్టు చెయ్యి. నా అభ్యంతరమేమీ లేదన్నది తీరి నూన్పని తనువెందుకు తెచ్చుకోవాలంటివా, చడిచప్పుడు కాకుండ నీదారిని నీవు పొమ్మని చెప్పినది.

వెంటనే పెద్దపులికి హృదయం భేదించినది. నిర్హేతుకంగా, బలవంతుడితో కలహ మెందు కనుకొన్నది కాబోలు. అల్లుడా? నాదారిని నేను పోతానుగాని, నే నీమార్గమునవచ్చినట్టు మృగరాజుతో చెప్పవుగదా? అని చేతులో చెయ్యి వేయించుకొని, తప్పులో గంటలాసున వెళ్లిగా, అల్లుడు ప్రాణదానముచేసినాడని సంతోషిస్తూ, జారింది. ఈ విధముగా నక్క, యీ అవాంతరమునుకూడా తప్పించుకొన్నది.

కాని మరికొంతసేపటికి ఒక చిరుతపులి ఆత్రోవనువచ్చినది. దానిని చూచింది నక్క. ఇదీ ఒకంపుప మేలే అనుకొన్నది. ఎందుచేతనగా, చిరుతపులి బలమును దవడలు వాడియగుగోరలు కలది. యేనుగచర్మమును అనాయాసముగా చీల్చగలదు. ఇది నీచజాతిలో జేరినదికనుక, దీనిని కొంచెము మాంసమును తిననిచ్చిన, తృప్తిపడుటయే గాక మనకు కావలసినపనికూడా యిమనుకొన్నది. ఇంతేగాక, "నీచ మల్ప ప్రదానేన" అని యున్నది గనుక, దీనిని అనాయాసముగా వశపర్చుకొని, సంకల్ప మీడేర్చుకొనవచ్చునని, నిశ్చయించుకొని దగ్గరకురానిచ్చి యేమి అల్లుడా యెక్కడా కనపించడం మానుకోవు. బాలా ఒక్కట్టుకూడా కనపడుచున్నావు. ఆహారాదికములు సరిగా అమరుట లేదా? అని యేవేవో సాదువాక్యములు పలికినది. అంతట చిరుతపులి యేమన్నదంటే యేమిచెప్పుదు మా మా? కాలం యేమీ బాగాలేదు, ఒకనాడు దొరికి ఒకనాడు దొరకక యీలాగే తంటాలు పడుతూయున్నానని జవాబు చెప్పినది. నిన్ను చూచినా, నీ ఆకారము చూచినా నాకొక విధమైన జాలిపుట్టుతూయున్నది. నీకొక సలహా చెప్పుతాను, నేను చెప్పినట్లు వింటానా అని నక్క అడిగినది. ఇంతకంటెనా? తప్పకుండా వింటాను. మనూ అన్నది చిరుతపులి. అయితే చెప్పుతాను వినుమని యీక్రింది విధముగా చెప్ప మొదలిడినది.

ఈ సింహము ఒక యేనుగను చంపి, యిక్కడవుంచి, సమీపమందలి సరస్సునకు స్నానార్థ మేగుతూ నన్నిక్కడ కాపలా యుంచినది. నేను సింహము వచ్చే త్రోవలో వుండి చూస్తూయుంటాను. ఈలోపుగా, నీవు యేనుగవద్ద కేగి నీకు కడుపు పట్టినంత మాంసమును భుజింపుము. సింహము సరస్సునుండి, బయలుదేరడము కనిపెట్టి నేను సంజ్ఞ చేస్తాను. నీవు పారిపో. ఇది నేనుచేసే వుపకారం. యేమంటూనున్నది. నక్క 'ఇంతకంటె యేమి కావాలి మామా' యిది చాలదా అన్నది చిరుతపులి.

ఆ ప్రకారం నక్క కొంచెం దూరం వెళ్లి ఒక త్రోవలో కూర్చున్నది. ఇంతలో చిరుతపులి యేనుగ చర్మము చీల్చి, రంధ్రము చేసి మాంసమును తినుట మొదలు పెట్టినది. కొంచెం తిననిచ్చినది. తనకు కావలసినపని అయినది కదా అనుకొన్నది. వెంటనే సింహము వస్తూయున్నట్టు నటించి, సైగ చేసింది. అంతటితో చిరుతపులి సంతోషించి, పలాయనమైనది. ఇంతటితో అవాంతరాలన్నీ గడచాయిగదా అనుకొన్నది నక్క.

అటుతర్వాత తానుతినుట మొదలుపెట్టినది. కాని కడుపునిండా తిన్నతర్వాత కుయ్యక్కో తే, నక్క వాటికి తిన్నది అరగదట. ఈ నియమము ననుసరించి. కూయడం మొదలుపెట్టినది. ఒక నక్క కూయడంతోనే, కూత విన పడ్డంతవరకు నక్కలన్నీ కూతవినుపించినట్లు నకు వేరవలెననే ఆచారమట. నక్కల్లో అంతట నక్కలన్నీ జేరాయి. అంతట శ్లోకంలో ఆఖరి పాదం వినుపించింది. మిగతావాటి కన్నిటికి యెట్లంటే "సమశక్తిం పరాక్రమై 81 అని - ఇది వరకే కడుపునిండా తిన్నది గనుక, కడుపు నిండిన వేరం దీనిది. తినటానికి వచ్చినవి మిగతావి- స్థిమిత పడ్డవానిని, ఆత్రపడేవా డేమీ చేయలేడనే సంగతి లోకమంతా యెరింగినదే - ఈ న్యాయము ననుసరించి, మిగతావాటిని బుకాయించినది. తాను తింటూ విదలించినట్లు నటిస్తూ యిటూ అటూ కొంచెం కొంచెం, చిన్న చిన్న ముక్కలను విదలించుతూ, తన ఆధిక్యతను నిలుపుకుంటూ చిరకాలము యథేచ్ఛగా యేనుగ మాంసమును తినుచు కాలము గడిపినది. దీనిదా మొగాడితనమంటే మరొకరిదా? చూచారా?! పూర్వకాలమందు నక్కలలో కూడా యెటువంటి శక్తి యుండెడిదో?

బెంగుళూరి మ్యునిసిపాలిటి

(స్వకీయుని లేఖిని)

హెల్తుద్యోగి బదలాయింపుపై దీర్ఘచర్చ

బెంగుళూరు, ఏప్రిల్ 21:—

బెంగుళూరు పురపాలకసంఘ సాధారణసభ నిన్న మధ్యాహ్నము 12 గంటలకు శ్రీ పామిడి సుబ్బరాయశెట్టిగారి యధ్యక్షతక్రింద జరిగెను. సభకు, 28 సభ్యులు వచ్చియుండిరి. బెంగుళూరు నగరపు హెల్తు ఆఫీసరు, డా॥ రామచంద్రరావుగారిని యిచ్చటనుండి శివమొగ్గకు బదలాయించినందులకు, ప్రభుత్వమువారిచర్యను దీర్ఘముగా ఖండించిరి. ప్రప్రథమమున శ్రీ సి. యస్. నరసింగరావుగారు మాట్లాడుచు, ప్రభుత్వమువారు మ్యునిసిపల్ సభవారి తీర్మానమును త్రోసివేసి, డా॥ రామచంద్రరావుగారిని బదలాయించి రనియు, ఇట్టి విపరీతచర్య స్థానికసంస్థలకు మిక్కిలి హానికర మనియూ, అందుచేత, ప్రభుత్వమువారి ఆజ్ఞను నిరాకరింపవలసినదిగ చెప్పిరి.

అంతట, అధ్యక్షులు ముచ్చటించుచు, డా॥ రామచంద్రరావుగారి బదలాయింపును గురించి, తాము, ప్రభుత్వసభ్యునితో సంప్రతించి రనియు, గాని శ్రీ కె. మ్యాడన్‌గారు, బదలాయింపు మంచిహృదయముతోడనే గావింపబడెననియు, నుడివి రని, సభలో దెల్పిరి.

శ్రీ యస్. కె. వెంకటరంగంగారు యీక్రింది తీర్మానము నుపపాదించుచు, డా॥ పార్థసారథి శెట్టిగారిని మైసూరుప్రభుత్వమువారు ఈ పురపాలకసంఘమునకు, హెల్తుద్యోగిగా నియమించి, తద్వారా, మ్యునిసిపల్ సంఘమువారి హక్కును భంగపరచుట న్యాయవిరుద్ధమనియు, అందుచేత, ఆ సంఘమువారు క్రొత్త హెల్తు ఆఫీసరుగారికి నిటి మ్యునిసిపాలిటివారు జీతము నిచ్చుట, తప్పనియు, ఇట్టి తీర్మానమును, ప్రభుత్వమువారికి తెలుపవలెనని ముచ్చటించిరి.

శ్రీ కె. టి. భాష్యంగారు పై తీర్మానమును బలపరచిరి.

శ్రీ సి యస్. నరసింగరావుగారు మరియొక తీర్మానము నుపపాదించుచు బెంగుళూరు నగరమునకు 250- 50- 400 గ్రేడులో క్రొత్త ఆఫీసరును, నియమింపవలెనని దెల్పిరి.

శ్రీ బి. కెంపణ్ణగారు పైతీర్మానములకు వ్యతిరేకముగా మాట్లాడుచు, ప్రభుత్వమువారిని శ్లాఘించిరి. క్రొత్త హెల్తు అధికారి ఆరోగ్యశాఖలో సమర్థుడనియు, వయస్సులో నింకను చిన్నవాడనియు, ప్రభుత్వమువారు పురపాలకక్షేమమున కిట్టివారిని నియమించినారనియు, అందుచేత చర్చ అనావశ్యకమనియు నుడివిరి.

డా॥ రామన్‌గారు, డా॥ రామచంద్రరావుగారి పనిని మిక్కిలి శ్లాఘించి వారికి వయస్సు మీరిన దనియు, అందుచేత బెంగుళూరివంటి పెద్దనగరమునకు చిన్నతనమువారిని నియమించుట అవసర మని దెల్పిరి.

శ్రీ సంపిగె వెంకటపయ్యగారు చక్కని భాషణముతో ప్రభుత్వ చర్యను ఖండించుచు స్థానిక సంస్థలపై అధికారము చూపుట తత్త్వమునకు భంగకరియనీ, బెంగుళూరు సంఘమువారి మీద ఇట్టి అధికారము అప్పుడప్పుడు చలాయించుట కేవలము అవమానకర మనియు, నుడివిరి. రామచంద్ర రావుగారిని బదలాయించి మ్యునిసిపల్ తీర్మానమును నిరాకరించుట అన్యాయమని దెల్పిరి. (సార్థ ధ్వనులు)

తుదకు, శ్రీ బాలకృష్ణయ్యగారు, ఈక్రింది సవరణము నుపపాదించిరి. డా॥ రామచంద్రరావుగారి బదలాయింపు మ్యునిసిపల్ తీర్మానమునకు వ్యతిరేక మగుటచేత, ఇటుపై యీ కౌన్సిలువారు, లేదు సొంత అధికారిని నియమింపవలెన."

చివరకు, సవరణతోపాటు శ్రీ వెంకటరంగంగారి తీర్మానము నెగ్గినది.

మ్యునిసిపల్ మేనేజరుగారి విశ్రాంతి

పిదప సంఘమువారు యీ క్రింది యంశముపై చర్చ గావించి కమీషనరుగారి చర్యను దీర్ఘముగా ఖండించిరి:—డిసెంబరు 30 వ తేదిని కమీషనరుగారు ప్రభుత్వమువారికి మ్యూనేజరు శ్రీ గోవిందరావుగారి విశ్రాంతిపై వ్రాసిన పత్రమును అంగీకరింపవలెను." కడచిన డిసెంబరు నెలలో పురపాలక సంఘమువారు శ్రీ గోవిందరావుగారికి, పర్విసు పెంచవలెనని, యొకతీర్మానమును గావించిరి. కమీషనరుగారు, ఇట్టి అభిప్రాయమును ప్రభుత్వమువారికి తెలిపిరి గాని, వారు అంగీకరింపలేదు.

శ్రీ నరసింగ రావుగారు, ప్రప్రథమమున మాటలాడుచు, శ్రీ గోవిందరావుగారికి, విశ్రాంతి నిచ్చుటకు, కమీషనర్‌గారికి పవర్సు లేద నిచెప్పిరి.

శ్రీ బి. కె. గరుడాచార్‌గారు, కమీషనర్‌గారి చర్యను ఖండించిరి. మ్యూనిసిపల్ కమీషనర్ శ్రీ డి. హెచ్. కృష్ణరావుగారు సమాధానమొసగుచు, శ్రీ గోవిందరావుగారికి, డిసెంబరు ఆఖరుకు విశ్రాంతి నిచ్చుట న్యాయ మనియు, ఆ రోజుకు వారికి 30 సంవత్సరము లాయెననియు సెంచుటకు కౌన్సిల్లువారికి గాని, తమకు గాని పవర్సులేదనియు, అందుచేత ఆందోళనపడ నవసరములేదని నుడివిరి.

తుదకు, కమీషనర్‌గారి చర్యను ఖండించి, 20 మంది ప్రతికూలముగా వోటు ఇచ్చిరి. తీర్మానము నెగ్గెను. తదుపరి, ఆ జెండాలో నున్న మరికొన్ని అంశములపై చర్చ గావించి, సభ ఆపుదల చేయబడెను.

సంపిగెలో 144 వ శెక్షను

తుంకూరు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగారు, సంపిగె పరిసరములో కొన్ని ప్రదేశముల తప్ప యితర చోటులలో జీవజంతులను, సంహరించగూడ దని సెక్షను 144 క్రింద ఒక నిషేధపు టుత్తరువును, గావించినారు.

చెరసాలలో రాజకీయఖైదీల సౌకర్యములు

లా మెంబరు కృష్ణనునాయరుగారి ఉపన్యాసము

కోయంబుత్తూరు, ఏప్రిలు 19—

కృష్ణనునాయరు గారు నేను ఉదయమున నిచటికి వచ్చిరి. నేడుసాయంకాలము మ్యునిసిపాలిటీవారు నాయుడుగారికి సన్మానపత్రము నొసగిరి. అపుడు నాయరుగారు రాజకీయఖైదీలలో క్లాసుల నేర్పరుచుటనుగూర్చి యిటుల నుడివిరి:

"1929 లో ఢిల్లీ రాష్ట్రీయప్రభుత్వముల ప్రతినిధులును యిండియాప్రభుత్వప్రతినిధులును చెరసాలల యిన్‌స్పెక్టరు జనరల్సును సమావేశమై నపుడు చేయబడిన నిబంధనలే యిపుడు అమలులోనున్నవి. సత్యాగ్రహఖైదీల సౌకర్యముల విషయమున తక్కిన రాష్ట్రముల ప్రభుత్వములకంటె మదరాసు ప్రభుత్వమువారు అధికమగు నౌదార్యమును చూపుచున్నారు. వీరిలో మిక్కిలి హెచ్చుమందికి ఏ. బి. క్లాసు లియ్యబడెను. ఇతరరాష్ట్రములు లన్నిటికంటెను మన రాష్ట్రములో ఏ. బి. క్లాసులవారి సంఖ్య మిక్కిలి హెచ్చుగానున్నది. ఒకవ్యక్తి మామూలుగా తన జీవితమును జరుపుకొను స్థితిని బట్టియే ఏ. బి. సి. క్లాసులవిభజన మేర్పరుపబడును. ఈ విషయమున హైకోర్టువారికిని తక్కిన అన్ని న్యాయస్థానములవారికినిగూడ దొరతనములవారు సూచనలు చేసియున్నారు. పగ సాధించవలెనను ఉద్దేశము గవర్నమెంటువారికి లేశమైనను లేదని నేను నిష్కర్షగా చెప్పగలను. దొరతనమువారు అతి ఉదారులుగానున్నారనియూడ నేను తలచుచున్నాను. న్యాయముగా చూచినచో యిపుడు ఏ. బి. క్లాసులలోనున్నవారిని చాలమందిని సి. క్లాసుకు మార్చవలసియే యుండును. కాని అది నా ఉద్దేశ మెంతమాత్రమును కాదు. రాజకీయఖైదీల సౌకర్యముల విషయమున దొరతనమునా రెట్టిలోపమును కలిగించుటలేదని నేను చెప్పగలను." అని కృష్ణనునాయరు గారు నుడివిరి.

లా-మెంబరుగారికి కోయంబుత్తూరులో విందు

కోయంబుత్తూరు ఏప్రిలు 21:—

కోయంబుత్తూరు, జిల్లాబోర్డు వారు లా మెంబరు కృష్ణనునాయరుగారికి కోయంబుత్తూరులో నున్నగాంధి ఇర్విను క్రీడా రంగమందు పెద్ద విందొసంగిరి:

జిల్లాబోర్డు కార్యాలయమందు డి॥బి॥ పి.యస్. రత్నసభాపతి మొదలియారుగారు (జిల్లాబోర్డు ప్రెసిడెంటు) యొక్క ఆకారపటమును కృష్ణనాయరుగారు బహిరంగ పరచిరి. (అ. ప్రె.)

బ్రిటిషు దిగుమతిసుంకములు నూటికి 20 చొప్పున

లండన్, ఏప్రిల్ 21:—

బ్రిటనులో అపారముగ దిగుమతియగు మృణ్మయపాత్రలు, గాజుసామాను నేతపరిశ్రమపై నూటికి 20 చొప్పున దిగుమతిసుంకమును విధించెదరు. (నూలు మినహాయింపు) కాగితములు దానికి సంబంధించిన సరకులు రబ్బరుసరకులు, చీపుర్లు, బ్రషులు, కత్తులు, ఇతరయంత్రములు, రసాయనపదార్థములు, డబ్బాలలో వేసి దిగుమతిచేయు కాయకూరలు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన సామానులపై కూడ నూటికి 20 చొప్పున దిగుమతి సుంకములు విధింపబడును. త్రాళ్లు, ధారము, గుజ్జు కాగితపు అట్టలు వ్యవసాయ యంత్రములు, పనిముట్లు లోహపు తలుపులు కిటికీద్వారబంధములు బాగుచేసిన చర్మము మున్నగువాటిపై నూటికి 15 చొప్పున దిగుమతి సుంకములు విధింపబడును. పండ్లుగుజ్జు, తోలుపెట్టెలు పంచలు చాయాపట కాగితములు మున్నగువాటిపై 25 చొప్పున దుస్తులు కృత్రిమపు పుష్పములు పూసలుపై 30 చొప్పున దిగుమతి సుంకములను విధించెదరు. (రూటరు)

వర్తకశాఖామాత్యుడు

కామన్సుసభలో గూర్చుండుటకు నూతన శాసనము

లండన్, ఏప్రిలు 21:—

యాజకాణిశాలమున కామన్సుసభలోకూర్చుండుట కధికారముగల వ్యక్తులను గూర్చి శాసనము చేసినపుడు వర్తకశాఖామాత్యుని విషయమై మరచిపోయిరి. అప్పటినుండియు ఇతనికి కామన్సుసభలో స్థానము లేదు. సభకుపోవలెనన్న లక్షుల కొలది మొత్తమును కట్టవలసియుండెనట. అట్టి తొందరలు లేకుండచేయుటకు ప్రభువుల సభలోను కామన్సుసభలోను చట్టమును శుక్రవారము సోమవారము ప్రవేశపెట్టెదరట. (రూటరు)

బ్రిటిషు అమెరికా దచ్చి స్వీడను బ్యాంకర్లు జర్మనీ కిచ్చిన 125000000 డాలరుల అప్పును తీర్చుటకు జర్మనీకి 1933 నవంబరు 10 తేదీవరకు గడవు నిచ్చిరి.

అపూర్వమైన చందన పరిమళము చేర్చబడిన వినోలియా, సబ్బుబిళ్లలయొక్క అమూల్యమైన నురుగు మీకు చల్లదనమును సౌఖ్యమును, ఒసగగలదు. అలసటను తొలగించును.

VINOLIA
SANDALWOOD
BATH TABLETS

మీస్నానమునకు
అపూర్వమైన
చందన
పరిమళము

I-VBT-205-19A

VINOLIA COMPANY LIMITED

ఆయుధవిసర్జనసభ

ఆంగ్లప్రెంచి ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయములు

చర్చ కష్టసాధ్యము వచ్చినది

జనీవా, ఏప్రిలు 21:—

మక్డానాల్డు, టార్డ్యూ, స్టీంసన్ బ్రూయినింగ్ గ్రాండీ, పైమనుగార్లు కలిసి విందుకుబయిరి. ఆయుధ విసర్జనసభలో చర్చ కష్టసాధ్యమవచ్చినది. బ్రిటిషువారు సూచించు ఆయుధవిసర్జనవిధానమునే అంతర్జాతీయప్రభుత్వములు ఆమోదించుచున్నవి. మిక్కిలివ్యగ్రచర్యకు తోడ్పడు ఆయుధసామగ్రిని విసర్జించవలెనని బ్రిటిషువారనుచున్నారు. అమెరికా, జర్మనీ, ఇటలీ, స్విట్జర్లండు కన్నడాప్రభుత్వములవారి సూచనను ఇనివరకే ఆమోదించిరి. మూడు సంవత్సరములనుండి మాటలతోనే సరిపోయినది. నేటి కిట్టి సూచన ఇనమిత్తమని ఏర్పడినందులకు ఎంతయు సంతసమగుచున్నదని కనడా ప్రతినిధి నుడివెను. బ్రిటిషువిధానమునకును ఫ్రెంచి విధానమునకును పరస్పర విరోధముగ నున్నది. బాంబులను బరపు పెద్దవిమానములన్నిటిని జాతి సమితిపరము చేయవలెనని ఫ్రెంచివారనుచున్నారు. పెద్దతిమ్మలు, పెద్దజలాంతర్గాములు యుద్ధనౌకలు 10 వేల టన్నులబరువునకు పైబడిన వాటిని జాతిసమితి పరము చేయవలె నని ఫ్రెంచి వారనుచున్నారు. (రూటరు)

బ్రిటిషు ప్రభుత్వము గానించిన ఆయుధ విసర్జనసూచనను బ్రిటిషు ఫ్రీస్టేటు ఇండియాదక్షిణ ఆఫ్రికా, జపాను, హాలండు, ఆస్ట్రేలియా, చీనా స్విట్జర్లండు, రష్యా ప్రతినిధులుకూడ బ్రిటిషు ప్రభుత్వమువారి ఆయుధవిసర్జనసూచనను అమోదించెను. రుమేనియా ప్రతినిధి సూచనను ఆక్షేపించలేదు. కాని ఏప్రకారము ఆయుధవిసర్జనమును గావించవలెను. వివరములను 14 ప్రభుత్వముల తరపున తెలిపెను రేపటివంకకు ఆయుధ విసర్జనసభ ఆపుచేయబడెను. (రూటరు)

అమెరికా విధించెడి వడ్డీ

హూవరుప్రకటనము ప్రకారము అమెరికా కీయవలసిన అప్పులను తీర్చుట కీయబడిన గడువు వర్తించు అప్పులన్నిటిమీద నూటికి 4 చొప్పున 10 ఏండ్లవరకు అమెరికా వడ్డీని వసూలుచేయునట. (రూటరు)

శిక్ష తొలగుటయేగాక పరిహారమునుకూడ ఇవ్వబడుట

1927 లో బ్రిటిషు నౌకాధికారిని స్వల్ప దొంగతనమునకు పట్టుకొని శిక్షించిరి. కాని ఇంకొకరిని పట్టుకొనుటకు బదులు పొరబాటున ఇతనిని పట్టుకొనిరని బ్రిటిషుగాయకుబారి పోర్చుగీసు ప్రభుత్వమువారితో మాట్లాగా వారీవ్యక్తికి వివిధించిన శిక్షను కొట్టివేయుటయేగాక నేరస్థుడు గాడనుచు 1800 పౌనుల పరిహారమునిప్పించిరి. ఒకసంవత్సరము ఇతడు చెరసాలయందు శిక్ష ననుభవించెను. (రూ. ప్ర. తం)

తేయాకు పన్నుపై బుద్ధిమంతు లెవరును జగడమాడరని మార్నింగుపోస్టు పత్రిక వ్రాయుచున్నది. ఇకమీదట సిలోనులో తేయాకు బ్రిటిషు మార్కెటులో బాగుగ విక్రయమగును. సిలోను తేయాకు బ్రిటిషుమార్కెటులందు విస్తారము విక్రయమగుచుండ బ్రిటిషు తేయాకుకు సిలోను సహాయము చేయుకపోవుట విచారకర మనుచున్నారు. (రూ. ప్ర. తం)

జాతిసమితి అసంబ్లీ తీర్మానము

జపాను అసమ్మతి - ప్రతిస్తంభము

జనీవా, ఏప్రిల్ 21:—

జాతిసమితి సభ్యులకును జపానుకును తగాదా సాగుచునే యున్నది. జపాను జాతిసమితి సభవారి మాటలను ఆలకక ద్రోయుచున్నది. జాతిసమితి అసంబ్లీ తీర్మానమును జపాను ప్రభుత్వమువారు అంగీకరించుటలేదట. జపాను గౌరవమునకు తక్కువ భంగకరమగు సిద్ధాంతమును ప్రవేశపెట్టనటుల చేయుటకు జపాను ప్రయత్నించుచున్నది.

ఈ తగాదా కంతకును ప్రధాన కారణము మ్యాంగుహేనుండి జపాను సేనలు మరలు తేదీని నిర్ణయించుటకు జాతిసమితి సభవారు మిత్రసంఘమునకు వదలుటయే. ఈ సంఘమువారు జపాను సమ్మతిని బడసిగాని లేకుండగాని తేదీ నిర్ణయించ వచ్చునట. ప్రాచీన సాంప్రదాయము ప్రకారము జపాను ప్రభుత్వమువారికి సైనిక వ్యవహారములో ప్రవేశించుటకు అధికారములేదట. వా రెట్టి యుత్తరువును జపాను సైన్యమున కీయజాలరు. సైనికుల చర్యలుకూడ సమ్మతించుటకైన అధికారము లేదట. ఆయధికారమంతయు జపానుచక్రవర్తిదే యని తెలుపుచున్నారు.

ఇట్టి సందర్భములంటేసి జపాను చక్రవర్తి ప్రతినిధుల యభిప్రాయమునకు ప్రతికూలముగా మిత్రసంఘమువారు జపానుసేనలు ఫలానా తేదీలో పుగ ఖాళీ చేసి పోవలెననుచో అయ్యది జపాను చక్రవర్తికి న్యూనతగ నుండును. అట్టివానిని తలంచుటయే కష్టము. ఈతీర్మానమును చాలసేపు ఆలోచించి చేయుటచే తగాదాలేకుండ జపాను పైటపడుట కష్టము. అనగా ప్రతిష్టంభము జరుగకుండ వ్యవహారము గడచునటుల లేదట. ఈవ్యవహారము సెమ్మదిగ పరిష్కారము కాదనుచున్నారు. (రూటరు)

బ్రిటిషు ఆర్థిక పత్ర నిరసనము

చర్చిలుగారి గంభీరోపన్యాసము

లండన్, ఏప్రిలు 21:—

కామన్సుసభలో బ్రిటిషు ఆర్థికపత్రమును గూర్చి చాంబర్లేనుగారు గావించిన యుపన్యాసము మంద బుద్ధితో గూడుకొనెను. చర్చిలుగారి యుపన్యాసము సభ్యులను దిగ్భ్రమ జెందించెను. ఆర్థిక పత్రము పూర్తిగా ఆశాభంగముగ నున్నదని అంగీకరింపకున్నను ఆదాయపు పన్నును తగ్గించలేదనియు, బీరు పన్నును తగ్గించలేదనియు చర్చిలుగారు విచారమును తెలియచేసిరి. తేయాకు పన్నులను మరల విధింపటకు ముందు ఇండియా సిలోను సరుకులపై పన్నులను విధించవలె ననిరి. తాను అమెరికాలో సంచారము సల్పినపుడు రెండు సంవత్సరముల నాటి ఆర్థికపరిస్థితులను ఇప్పటి ఆర్థిక పరిస్థితులను పోల్చి చూచితననియు అమెరికనులు బ్రిటను క్షీణ దశయందున్నదని అనుకొని రనియు నే డన్నవో అమెరికా బ్రిటనును కొనియాడుచు మత్సరపడుచున్న పనియు చర్చిలుగారు నుడివిరి. (రూ. ప్ర. తంతి.)

ఇంగ్లండు బ్యాంకు డిస్కౌంటు రేటును నూటికి 3 చేసిరి.